# చెడుపై మంచి యుద్ధం... నౌరోజ్ పర్వదినం

కరెంట్ అఫైర్స్

## ప్రకృతి పునరుద్ధరణ, ఆధ్యాత్మిక పునరుజ్జీవనం

- **నౌరోజ్ పర్వదినం:** పార్సీల నూతన సంవత్సరం
- ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మార్చి 21న నౌరోజ్‌ను అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించడంతో, పార్సీలు ప్రతి సంవత్సరం నౌరోజ్ పండుగ‘ను జరుపుకుంటున్నారు.
- నవ్రోజ్ లేదా నౌరోజ్ అంటే, పర్షియన్ భాషలో ‘నూతన ఆరంభం’ అని అర్థం.
- దీనికి 3000 సంవత్సరాల చరిత్ర ఉంది.
- ఇరానియన్ సోలార్ హిజ్రీ క్యాలెండర్ (పర్షియన్ క్యాలెండర్) ప్రకారం, వసంత విషువత్తు (spring equinox) ఆధారంగా లేదా గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి19, 21 తేదీల్లో జరుపుకొనే ఈ పండుగతో వీరికి నూతన సంవత్సరం ఆరంభం అవుతుంది.
- సోలార్ హిజ్రీ క్యాలెండర్, షాహెన్‌షాహి క్యాలెండర్లను దేశంలోని పారిసీలు అనుసరిస్తున్నారు. దీని కారణంగా దేశంలో నౌరోజ్ పర్వదినాన్ని రెండుసార్లు జరుపుకుంటారు.
- ఈ పండుగను ఆసియా, పసిఫిక్ ప్రాంతంలోని పర్షియన్, ఇరానియన్ జొరాస్ట్రియన్ సంతతికి చెందిన ప్రజలు, అలాగే బహాయిలు (1844లో పర్షియా (ఇరాన్)లో ముస్లిం విశ్వాసం షియా శాఖ నుంచి ఉద్భవించిన స్వతంత్ర మతం) ముస్లిం ప్రజలు జరుపుకొంటారు.
- నౌరోజ్ పర్వదినం ముఖ్యోద్దేశం: చెడుపై మంచి యుద్ధం, ప్రకృతి పునరుద్ధరణ, ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని పెంపొందించడం.
- దీన్ని, UNESCO ‘ఇంటాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ ఆఫ్ హ్యూమానిటీ ఆఫ్ ఇండియా’ జాబితాలో 2016లో చేర్చింది.
- పండుగలో ప్రధానమైనది ‘హాఫ్ట్-సైన్ టేబుల్’ (Haft-s+n table).
- దీనిపై ప్రకృతి పునరుద్ధరణ, మానవ ధర్మాలను సూచించే పర్షియన్ అక్షరమాలలోని ‘S’ అక్షరంతో మొదలయ్యే ఏడు పదార్థాలను పెడతారు.
- Sabzeh/మొలకెత్తిన గోధుమలు (sprouted wheat): పునర్జన్మకు సూచిక
- Sirkeh/వెనిగర్(vinegar): సహనానికి సూచిక,
- Seeb/యాపిల్స్(Apple): అందానికి సూచిక,
- Seer/వెల్లుల్లి(garlic): ఔషధం/మంచి ఆరోగ్యానికి సూచిక,
- Sumac/బెర్రీస్(berries): సూర్యోదయానికి సూచిక,
- Sikkeh/నాణెం(coin): సంపద, శ్రేయస్సుకు సూచిక,
- Samanu/గోధుమ హల్వా(wheat pudding): సంపద, సంతానోత్పత్తికి సూచిక.



## అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తొలి మహిళా అధ్యక్షురాలి ఎంపిక



- అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) అధ్యక్ష పదవికి ఒలింపిక్ మాజీ స్విమ్మర్ క్రిస్టీ కోవెంట్రీ ఎన్నికయ్యారు.
- 12 ఏండ్ల పాటు ఐవోసీ చీఫ్‌గా వ్యవహరించిన థామస్ బాచ్ స్థానంలో జూన్ 23న క్రిస్టీ కోవెంట్రీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈమె 2033 వరకు పదవిలో కొనసాగనున్నారు.
- 131 ఏళ్ల చరిత్రలో ఐవోసీ అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టనున్న తొలి మహిళగా, ఆఫ్రికా జాతీయురాలిగా జింబాబ్వేకు చెందిన క్రిస్టీ కోవెంట్రీ చరిత్ర సృష్టించారు.
- క్రిస్టీ కోవెంట్రీ ఒలింపిక్స్‌లో స్విమ్మింగ్ విభాగంలో రెండు సార్లు గోల్డ్ మెడల్ సాధించారు.

**అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ**

- 1894, జూన్ 23న పియేర్ డి కౌబెర్టిన్, వికెలాస్ స్థాపించారు.

**ప్రధాన కార్యాలయం:** స్విట్జర్లాండ్ (లౌసాన్ నగరం)
**ఐవోసీ నినాదం:** ‘సిటియస్, ఆల్టియస్, ఫోర్టియస్, కమ్యూనిటర్,( శ్రేష్ఠత, ఆకాంక్ష, సాధన, సంఘీభావం)

- ఐవోసీ అధ్యక్ష పదవిలో గరిష్ఠంగా 12 ఏళ్లు ఉండొచ్చు.
- 2028 ఒలింపిక్స్‌కు లాస్ ఏంజిల్స్(అమెరికా), 2032 ఒలింపిక్స్‌కు బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా) ఆతిథ్యం ఇవ్వనున్నాయి. 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్, మిడిల్‌ఈస్ట్ దేశాలు పోటీపడుతున్నాయి.

## భీమ్-యూపీఐ లావాదేవీల ప్రోత్సాహక పథకానికి క్యాబినెట్ ఆమోదం




- చిన్న వ్యాపారులను డిజిటల్ లావాదేవీలకు మరింతగా ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1,500 కోట్ల ప్రోత్సాహక పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1500 కోట్లతో ఆమోదించింది. తక్కువ విలువతో కూడిన యూపీఐ లావాదేవీలకు (వ్యక్తి నుంచి వ్యాపారికి) ఈ స్కీమ్ కింద ఆర్థిక ప్రోత్సాహక పథకాన్ని క్యాబినెట్ నిర్ణయించింది. ఈ స్కీమ్ 2026 వరకు కొనసాగుతుంది.
- 2024, ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఈ ప్రోత్సాహకాల కింద రూ.1500 కోట్లు చెల్లించేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. దీని వల్ల చిన్న వ్యాపారులకు లబ్ధి చేకూరనుంది.
- ఈ పథకం, రూ.2,000 లోపు ఉన్న UPI లావాదేవీలపై 0.15% ప్రోత్సాహకాన్ని అందజేస్తుంది. దీంతో చిన్న వ్యాపారులు ఎలాంటి ట్రాన్సాక్షన్ ఛార్జీల భారాన్ని లేకుండా UPI వాడుకోవచ్చు. అంతేకాదు Zero MDR (Merchant Discount Rate) విధానం అమల్లో ఉండటంతో, వ్యాపారులు ఎటువంటి అదనపు ఖర్చులు పెట్టాల్సిన అవసరం ఉండదు.
- ఈ పథకం వల్ల దేశవ్యాప్తంగా చిన్న వ్యాపారులు డిజిటల్ లావాదేవీలను విస్తృతంగా అంగీకరించేందుకు ప్రోత్సాహం లభిస్తుంది.
- చిల్లర వ్యాపారాలు, చిన్న దుకాణదారులు, టీ కొట్టు, కిరాణా షాపుల వంటి వ్యాపారాలు దీనివల్ల ప్రత్యక్ష ప్రయోజనాన్ని పొందుతాయి.
- వినియోగదారులు కూడా ఎటువంటి అదనపు ఛార్జీలను చెల్లించకుండా UPI ద్వారా చెల్లింపులు చేయగలరు.
- ప్రభుత్వ అంచనాల ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరంలో 8,839 కోట్ల డిజిటల్ లావాదేవీలు జరిగాయి. ఈ సంఖ్య 2023-24 నాటికి 18,737 కోట్లకు పెరిగింది.
- UPI ఉపయోగం 46% పెరిగింది, అంటే 2021-22లో 4,597 కోట్ల లావాదేవీలు జరిగినా, 2023-24 నాటికి 13,116 కోట్లకు పెరిగాయి. ఈ వృద్ధిలో చిన్న వ్యాపారులు కీలక పాత్ర పోషించారు.
- ప్రోత్సాహక నిధుల పంపిణీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 80% నిధులను ప్రతి త్రైమాసికానికి బ్యాంకులకు నేరుగా చెల్లిస్తారు.
- మిగిలిన 20% మొత్తాన్ని బ్యాంకుల సేవా ప్రమాణాలను బట్టి విడుదల చేస్తారు. బ్యాంకుల టెక్నికల్ డిక్లైన్ రేట్ 0.75% కంటే తక్కువగా ఉంటే 10% అదనపు బోనస్, అలాగే సిస్టమ్ అప్‌టైమ్ 99.5% కంటే ఎక్కువగా ఉంటే మరో 10% బోనస్ అందజేయనున్నారు.
- ఈ పథకంతో చిన్న వ్యాపారులు డిజిటల్ చెల్లింపులను విస్తృతంగా స్వీకరించేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాదు వినియోగదారులు ఎలాంటి అదనపు ఛార్జీలను చెల్లించాల్సిన అవసరం లేకుండా రూ.2,000 లోపు UPI లావాదేవీలు చేయవచ్చు.

## అంతరిక్ష కేంద్రం.. ప్రయోజనాలు అనేకం

- భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులో నిత్యం భూమి చుట్టూ పరిభ్రమించే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)భూమికి సంబంధించి అనేక రకాల డేటా, చిత్రాలను సేకరిస్తుంది. ఇప్పటివరకూ 35 లక్షలకుపైగా ఫొటోలు తీసింది. ఇవి భూవాతావరణం, ప్రకృతి విపత్తులు, కాంతి కాలుష్యం వంటి అంశాలపై పరిశోధనకు దోహదపడ్డాయి.
- జీవ పరిశోధనలు: ఐఎస్ఎస్‌లో ఉండే భారరహిత వాతావరణం డీఎన్ఏ సీక్వెన్సింగ్, జీనోమ్ ఎడిటింగ్ నుంచి సూక్ష్మజీవులపై అధ్యయనం వంటి జీవ సంబంధ ప్రయోగాల నిర్వహణకు అనువుగా ఉంటుంది.
- అంతరిక్ష కేంద్రంలోని నైసర్ టెలిస్కోపు కోసం అభివృద్ధి చేసిన అధునాతన ఎక్స్‌రే పరిజ్ఞానాలు భూమిపై వైద్యపరికరాల నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగ పడుతున్నాయి.
- ఐఎస్ఎస్‌లో ప్రొటీన్ క్రిస్టల్ వృద్ధిపై జరుగుతున్న అధ్యయనాలు.. ఔషధాలు, క్యాన్సర్ చికిత్స వ్యూహాలు, కృత్రిమ రక్తం రూపకల్పనకు వీలు కల్పిస్తున్నాయి.
- చికిత్సలేని డ్యూచెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ (డీఎండీ) అనే జన్యు రుగ్మతతో ముడిపడ్డ ఒక ప్రొటీన్‌పై అధ్యయనానికి అంతరిక్ష కేంద్రం వీలు కల్పించింది.

**భౌతికశాస్త్రంలో విప్లవాత్మక మార్పులు**

- భౌతిక రంగంలో పరిశోధనలు కొత్త పదార్థాలు తయారీకి వీలు కల్పిస్తున్నాయి. ద్రవాలు, బుడగలు తీరుతెన్నులపై లోతైన అవగాహనకు వీలు కలుగుతుంది.
- ఐఎస్ఎస్‌లోని ఎకోస్ట్రెస్ పరికరం నగరాలు తక్కువగా వేడిని శోషించుకునేలా చూడటానికి, అగ్నిప్రమాదాల ముప్పును తగ్గించడానికి, రైతులు తమ పొలాల్లో సమర్థంగా నీటిని ఉపయోగించుకోవడానికి అనువైన డేటాను అందిస్తుంది.
- అంతరిక్షంలో తయారీ రంగానికి రోదసీ కేంద్రం బాటలు పరుస్తుంది. త్రీడీ ముద్రిత మానవ కణజాలం నుంచి కమ్యూనికేషన్ల కోసం ఆప్టికల్ ఫైబర్ల వరకు అనేక వస్తువుల తయారీకి అవకాశాలు కల్పిస్తుంది.

మైక్రోగ్రావిటీ రీసెర్చ్ ల్యాబొరేటరీ: ISS మైక్రోగ్రావిటీ రీసెర్చ్ ల్యాబొరేటరీ పనిచేస్తుంది. ఇక్కడ శాస్త్రవేత్తలు మైక్రోగ్రావిటీ వాతావరణంలో ప్రయోగాలు నిర్వహిస్తారు. ఇది ఖగోళశాస్త్రం, జీవశాస్త్రం, మానవ శరీర శాస్త్రం, మెటీరియల్ సైన్స్, ద్రవ గతిశాస్త్రం వంటి వివిధ రంగాల్లో అధ్యయనాలకు అవకాశం ఉంటుంది. ఈ ప్రయోగాలు భూమిపై గ్రావిటీ కారణంగా సాధ్యం కావు.

## జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమం

- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం సవరించిన జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమం (NPDD)కు ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రాయోజిత పథకంగా జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమానికి అదనంగా రూ.1000 కోట్లు కేటాయించారు. దీంతో 15వ ఆర్థిక సంఘం కాలానికి (2021-22 నుంచి 2025-26) మొత్తం బడ్జెట్ రూ.2790 కోట్లకు చేరుకుంది.
- ఈ పథకంలో ఉన్న కీలక కాంపోనెంట్లు. 1. కాంపోనెంట్-ఎ, 2. కాంపోనెంట్-బి

**కాంపోనెంట్-ఎ**

- పాల శీతలీకరణ ప్లాంట్లు, అధునాతన పాల పరీక్ష ప్రయోగశాలలు, సర్టిఫికేషన్ వ్యవస్థలు వంటి అవసరమైన డెయిరీ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కొత్త గ్రామీణ పాడి సహకార సంఘాల ఏర్పాటుకు తోడ్పాటును ఇస్తుంది.
- ఈశాన్య రాష్ట్రాలు, (ఎన్ఈఆర్), కొండ ప్రాంతాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పాల సేకరణ, ప్రాసెసింగ్ సామర్థ్యాలను బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా మారుమూల, వెనుకబడిన ప్రాంతాల్లో, అలాగే ప్రత్యేక గ్రాంట్‌తో రెండు పాల ఉత్పత్తి కంపెనీల (ఎంపీసీ) ఏర్పాటుకు మద్దతు ఇస్తుంది.

**కాంపోనెంట్-బి**

- సహకార సంఘాల ద్వారా పాడి పరిశ్రమ (డెయిరీ త్రూ కోఆపరేటివ్స్ -డీటీసీ) అని పిలిచే కాంపోనెంట్ బి, జపాన్ ప్రభుత్వంతోనూ, జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) తోనూ కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం, భాగస్వామ్యాల ద్వారా పాడి పరిశ్రమలో అభివృద్ధి సాధించేందుకు ప్రయత్నిస్తుంది.
- ఇది తొమ్మిది రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరాఖండ్ ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్) లో పాడి సహకార సంఘాల సుస్థిర అభివృద్ధి, ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది.
- సవరించిన జాతీయ పాడి అభివృద్ధి కార్యక్రమం 10,000 కొత్త పాల సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- ఇది 3.2 లక్షల మేర కొత్త ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టించనుంది. ప్రత్యేకంగా, పాడి పరిశ్రమలో 70% ఉన్న మహిళా కార్మికులకు మహిళలకు మరింత ప్రయోజనం చేకూర్చనుంది.
- సవరించిన జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి కార్యక్రమం శ్వేత విప్లవం 2.0కు అనుగుణంగా భారతదేశ ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది.
- కొత్త సాంకేతికత, నాణ్యమైన పరీక్ష ప్రయోగశాలలను అందించడం ద్వారా కొత్తగా ఏర్పడిన సహకార సంఘాలకు మరింత మద్దతు ఇస్తుంది.
- ఈ కార్యక్రమం గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి, దేశవ్యాప్తంగా లక్షలాదిమంది రైతులు, సంబంధిత వర్గాలకు ప్రయోజనం చేకూర్చే బలమైన, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనగల మరింత సుస్థిర పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుంది.
- జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం 2014-15లో ప్రారంభించింది.
- ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ అమలుచేస్తుంది.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐడీబీఐలో...

**ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్‌లో స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 119
- పోస్టులు: స్పెషలిస్ట్ ఆఫీసర్
- విభాగాలు: ఆడిట్-ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, లీగల్, రిస్క్ మేనేజ్‌మెంట్, డిజిటల్ బ్యాంకింగ్, సెక్యూరిటీ, ఐటీ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 20
- వెబ్‌సైట్: www.idbibank.in

### ‘డీఆర్‌డీవో’లో ప్రవేశాలు...

**డీఆర్‌డీవో పరిధిలోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- కోర్సులు: ఎంటెక్, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్-2025
- స్పెషలైజేషన్లు: ఎంటెక్ (ఏరోస్పేస్, సీఎస్ఈ (ఏఐ), ఈసీఈ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్, ఆటోమేషన్ అండ్ రోబోటిక్ తదితరాలు
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: www.diat.ac.in

### నీరీలో..

**హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (నీరీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: ప్రాజెక్ట్ అసిస్టెంట్
- అర్హతలు: సంబంధిత విభాగంలో బీఎస్సీ ఉత్తీర్ణత
- ఎంపిక: ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 11
- వెబ్‌సైట్: https://www.neeri.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-1: జనరల్ ఎస్సే, ఆర్.ఆర్.బి : పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 17వ బ్రిక్స్ సమ్మిట్ ఏ నగరంలో నిర్వహించనున్నారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం

## జనరల్ నాలెడ్జ్

1. రాజీవ్ కుమార్ స్థానంలో భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియమితులయ్యారు. ఆయన ఎప్పటి వరకు పదవిలో ఉంటారు?
   1) 2029, జనవరి 26
   2) 2029, మార్చి 31
   3) 2029, సెప్టెంబర్ 10
   4) 2029, డిసెంబర్ 10
2. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ అభివృద్ధి చేసిన ‘మత్స్య 6000’ అనే నాలుగో తరం లోతైన సముద్ర మానవ శాస్త్రీయ సబ్‌మెర్సిబుల్ దాని తడి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ పరీక్ష ఏ ఓడరేవు సమీపంలో జరిగింది?
   1) చెన్నై పోర్ట్ 2) ఎన్నోర్ పోర్ట్
   3) ట్యూటికోరిన్ పోర్ట్
   4) కట్టుపల్లి పోర్ట్
3. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ‘ఫ్యూచర్ బ్రాండ్ ఇండెక్స్ 2024’లో రెండో స్థానాన్ని ఏ కంపెనీ దక్కించుకుంది?
   1) యాపిల్ 2) సామ్‌సంగ్
   3) నైక్ 4) వాల్ట్ డిస్నీ
4. 78వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డును 2025లో ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకున్న చిత్రం ఏది?
   1) Canclave
   2) The Brutalist
   3) Anora 4) A Real pain
5. పప్పు ధాన్యాలు, నూనె గింజలకు ధర హామీని అందించడం లక్ష్యంగా పెట్టుకున్న PM-AASHA పథకాన్ని ప్రభుత్వం 2025-26 వరకు ఆమోదిస్తుంది. 2025-26 బడ్జెట్‌లో రాష్ట్ర తుర ఉరద్, మసూర్ ఉత్పత్తిలో 100 శాతం సేకరించాలని ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలకు నిర్ణయించింది?
   1) 5 సంవత్సరాలు
   2) 8 సంవత్సరాలు
   3) 4 సంవత్సరాలు
   4) 10 సంవత్సరాలు
6. పైలట్ కార్యక్రమంలో భాగంగా నేషనల జియోస్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్ ఎక్కడ ప్రారంభించారు?
   1) రాజస్థాన్ 2) తెలంగాణ
   3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్
7. 17వ బ్రిక్స్ సమ్మిట్ 2025, జూలై 6 నుంచి 7 వరకు బ్రెజిల్‌లోని ఏ నగరంలో జరగనుంది?
   1) సావ్ పౌలో 2) రియోడిజనిరో
   3) బ్రాసిల్లా 4) స్టేట్ ఆఫ్ బహియ
8. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ MSME ల కోసం మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద లబ్ధిదారునికి ఎంత వరకు పూచీకత్తు లేని రుణాలు ఇవ్వబడతాయి?
   1) రూ.200 కోట్లు
   2) రూ.100 కోట్లు
   3) రూ.20 కోట్లు
   4) రూ.15 కోట్లు
9. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.262 కోట్ల లాభాన్ని ప్రకటించింది, ఇది 2007 తర్వాత ఇదే మొదటిసారి బీఎస్ఎన్ఎల్ ప్రస్తుత చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎవరు?
   1) సంజయ్ గుప్తా 2) పీకే పవర్
   3) రాబర్ట్ జే రవి 4) ఆర్‌కే గుప్తా
10. నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినందుకు నైనిటాల్ బ్యాంక్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన మొత్తం జరిమానా ఎంత?
    1) రూ.68.1 లక్షలు
    2) రూ.61.4 లక్షలు
    3) రూ.88.1 లక్షలు
    4) రూ.72.5 లక్షలు
11. 2025, మే 3 నుంచి 5 వరకు జరిగే 4వ దక్షిణాసియా సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను ఏ నగరం నిర్వహించనుంది?
    1) యూకే 2) యూఎస్
    3) జపాన్ 4) ఇండియా
12. ప్రపంచ పర్యాటక స్థితిస్థాపక దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకొంటారు?
    1) ఫిబ్రవరి 15 2) ఫిబ్రవరి 17
    3) ఫిబ్రవరి 16 4) ఫిబ్రవరి 18
13. 2025, ఫిబ్రవరిలో కీలకమైన ఖనిజాల్లో సహకారాన్ని పెంపొందించడానికి ట్రస్ట్ చొరవను ప్రారంభించిన రెండు దేశాలు ఏవి?
    1) ఇండియా, రష్యా
    2) ఇండియా, యూఎస్ఏ
    3) రష్యా, చైనా
    4) ఇండియా, జపాన్



**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 4 | 3. 2 | 4. 1 |
| 5. 3 | 6. 3 | 7. 3 | 8. 2 |
| 9. 3 | 10. 1 | 11. 3 | 12. 2 |
| 13. 2 | | | |

1. ఏ సంస్థ ‘సైన్స్‌లో ఎక్కువ మంది మహిళలతో ప్రపంచాన్ని ఊహించుకోండి’ అనే ప్రచారాన్ని ప్రారంభించింది?
   1) యునెస్కో 2) యునిసెఫ్
   3) యూఎన్‌వో 4) యూఎన్‌జీసీ
2. 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రతిష్ఠాత్మక ప్రధానమంత్రి మెగా అవార్డులకు నామినేషన్లను ప్రారంభించినట్లు ఏ మంత్రిత్వ శాఖ ప్రకటించింది?
   1) సమాచార, ప్రసార శాఖ
   2) ఆయుష్ మంత్రిత్వ శాఖ
   3) హోం మంత్రిత్వ శాఖ
   4) ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ
3. డియో హాన్ అనే అరుదైన అంతరించిపోతున్న తెల్లటి రెక్కల బాతు ఇటీవల దిహింగ పట్కై జాతీయ ఉద్యానవనంలో కనిపించింది. ఇది ఏ రాష్ట్ర పక్షి?
   1) మణిపూర్ 2) అసోం
   3) మేఘాలయా 4) నాగాలాండ్
4. అసోంలోని జోగిఘోపా వద్ద ఏ నదిపై ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ ప్రారంభించారు?
   1) మానస్ నది 2) సంకోశ్ నది
   3) లోహిత్ నది 4) బ్రహ్మపుత్ర
5. భారత వాతావరణ శాఖ 150 సంవత్సరాల మైలురాయి ప్రయాణాన్ని జరుపుకొనేందుకు న్యూఢిల్లీలోని ‘మౌసమ్ భవన్’లో దేశంలోని మొదటి ఓపెన్ ఎయిర్ ఆర్ట్ వాల్ మ్యూజియాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి?
   1) డా. జితేంద్ర సింగ్
   2) డా. ఎస్ జైశంకర్
   3) రాజ్‌నాథ్ సింగ్
   4) భూపేంద్ర యాదవ్
6. ఇటీవల విడుదలైన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం పట్టణ ప్రాంతాల్లో 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారి నిరుద్యోగ రేటు ఎంత శాతం ఉంది?
   1) 6.4 శాతం 2) 6.5 శాతం
   3) 6.6 శాతం 4) 6.7 శాతం
7. గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లను కేంద్ర ప్రభుత్వం ఏ మూడు రాష్ట్రాలకు విడుదల చేసింది?
   1) తెలంగాణ, ఏపీ, తమిళనాడు
   2) మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్
   3) హర్యానా, పంజాబ్, రాజస్థాన్
   4) పంజాబ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్
8. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ రెప్యుటేషన్ ర్యాంకింగ్స్ 2025 ప్రకారం వరుసగా 14వ సంవత్సరం ర్యాంకింగ్‌లో మొదటి స్థానాన్ని పొందిన విశ్వవిద్యాలయం ఏది?
   1) ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ
   2) హార్వర్డ్ యూనివర్సిటీ
   3) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
   4) సింఘువా యూనివర్సిటీ
9. బీమా మంథన్ అంటే ఏమిటి?
   1) A Govt Sponsored Insurance Scheme
   2) A Quaterly review meeting held by IRDA with Insurance company CEOs
   3) A New insurance policy for rural areas
   4) A Digital platform for insurance claims
10. కరుణ ఆరోగ్య సురక్షా పద్ధతి పథకం ఏ రాష్ట్రానికి సంబంధించింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) కర్ణాటక 4) ఏపీ
11. 2025 ఐసీసీ పురుషుల చాంపియన్స్ ట్రోఫీని ఎక్కడ నిర్వహించారు?
    1) ఇండియా 2) పాకిస్థాన్
    3) దుబాయ్ 4) బంగ్లాదేశ్
12. జాతీయ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లలో పురుషుల జావెలిన్ ఎఫ్ 41లో స్వర్ణం గెలుచుకున్నవారు?
    1) నవదీప్ సింగ్
    2) సదేగ్ బైట్ సయాహ్
    3) యాసిన్ ఖోస్రవి
    4) మసాన్ యజదని
13. ఇటీవల మరణించిన నటి, నిర్మాత సి.కృష్ణవేణి 2004లో ఏ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు?
    1) నంది
    2) దాదాసాహెబ్ ఫాల్కే
    3) పద్మశ్రీ
    4) రఘుపతి వెంకటయ్య అవార్డు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 2 | 3. 2 | 4. 4 |
| 5. 1 | 6. 1 | 7. 4 | 8. 2 |
| 9. 2 | 10. 2 | 11. 2 | 12. 1 |
| 13. 4 | | | |

1. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ఏటా ఏ రోజున జరుపుకొంటారు?
   1) ఫిబ్రవరి 20 2) ఫిబ్రవరి 13
   3) ఫిబ్రవరి 21 4) ఫిబ్రవరి 23
2. న్యూఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
   1) బందన కుమారి 2) రేఖా గుప్తా
   3) ఆతిశీ మర్లేనా 4) పర్వేశ్ వర్మ
3. 72వ మిస్ వరల్డ్ ఈవెంట్‌ను ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
   1) తెలంగాణ 2) మహారాష్ట్ర
   3) కర్ణాటక 4) ఏపీ
4. చైనాకు 8 మిలియన్ల రైలు లింక్ ప్రాజెక్టును ఆమోదించిన దేశం?
   1) భూటాన్ 2) నేపాల్
   3) వియత్నాం 4) మయన్మార్
5. మొదటి జీ20 వర్కింగ్ గ్రూప్ సమావేశం ఏ దేశంలో జరిగింది?
   1) చైనా 2) దక్షిణాఫ్రికా
   3) శ్రీలంక 4) ఇండియా
6. భారత్, నేపాల్ ఏ రంగంలో తమ సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి?
   1) అగ్రికల్చర్
   2) స్టార్టప్ ఈకో సిస్టమ్
   3) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్
   4) సైన్స్ అండ్ టెక్నాలజీ
7. భారత్, జపాన్ మధ్య జరిగే ధర్మ గార్డియన్ విన్యాసం జపాన్‌లోని మౌంట్ పుజి వద్ద జరగనుంది. ధర్మ గార్డియన్ ఏ రకమైన వ్యాయామం?
   1) మిలిటరీ వ్యాయామం
   2) నేవల్ వ్యాయామం
   3) ఎయిర్‌ఫోర్స్
   4) కోస్ట్‌గార్డ్
8. పర్యావరణవేత్తలు ఏ నదిపై కాలుష్య పెరుగుదలకు కారణమయ్యే హెచ్చరిక జారీ చేశారు?
   1) కావేరి 2) సొపర్ణిక
   3) శరావతి 4) తుంగభద్ర
9. 2025, ఫిబ్రవరిలో భూకంప కారణంగా ఏ దేశం అత్యవసర పరిస్థితిలో ఉంది?
   1) జపాన్ 2) గ్రీస్
   3) నేపాల్ 4) ఇండియా
10. అరుణాచల్‌ప్రదేశ్ వ్యవస్థాపక దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) ఫిబ్రవరి 20 2) ఫిబ్రవరి 13
    3) ఫిబ్రవరి 21 4) ఫిబ్రవరి 23
11. గూగుల్ నూతన క్యాంపస్‌ను ఎక్కడ ప్రారంభించింది?
    1) హైదరాబాద్ 2) బెంగళూరు
    3) చెన్నై 4) అహ్మదాబాద్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 2 | 3. 1 | 4. 3 |
| 5. 2 | 6. 4 | 7. 1 | 8. 2 |
| 9. 2 | 10. 1 | 11. 2 | |

1. ఏటా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) ఫిబ్రవరి 21 2) ఫిబ్రవరి 20
   3) ఫిబ్రవరి 19 4) ఫిబ్రవరి 15
2. ఏ ఆనకట్ట నిర్వహణకు సంబంధించి కేరళపై తమిళనాడు లేవనెత్తిన అంశాలను పరిశీలించాలని సుప్రీంకోర్టు ఇటీవల జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ అధిపతి అధ్యక్షతన పర్యవేక్షక కమిటీని ఆదేశించింది?
   1) ముల్లపెరియార్ డ్యాం
   2) ఇడుక్కి డ్యాం
   3) బనాసుర సాగర డ్యాం
   4) మంగళం డ్యాం
3. గ్లోబల్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కొత్త క్వాంటం చిప్‌ను ఆవిష్కరించింది. ఆ చిప్ పేరు ఏమిటి?
   1) Groke 3 2) Majoranal
   3) Willow 4) IonQ
4. ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
   1) ఫరీదాబాద్ 2) అమృత్‌సర్
   3) లుధియానా 4) గురుగ్రామ్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 1 | 3. 2 | 4. 4 |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

